ప్రభాత జయభేరి
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 179
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 30-01-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి

# విద్యామంత్రిగా కోదండరామ్..?



✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 29:**

తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి మిగతా 4 లో

# వారంలో కళ్యాణ లక్ష్మీ మార్గదర్శకాలు




✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 29 :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో.. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే.. ప్రజాపాలన ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపర్చిన అధికారులు.. వాటిని వడపోసి అర్హుల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు.. ఆయా పథకాలకు సంబంధించి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే.. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు.. గత ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వగా.. అందుకు మిగతా 4 లో

# ఫ్రీ స్కూటీకి దరఖాస్తు చేసుకోండి



✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 29:**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచింది. తాజాగా యువతుల సాధికారతను పెంచే ఉచిత స్కూటీ పథకం అమలు చేయబోతోంది. 18 ఏళ్లు నిండిన యువతులంతా ఈ పథకానికి అర్హులే. ఈ స్కీం ద్వారా యువతులు ఉచితంగా స్కూటీలు పొంది తాము వెళ్లాలనుకునే చోటుకు వెళ్లొచ్చు. అలాగే యూనివర్సిటీల్లో తరగతులకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఈ పథకానికి మిగతా 4 లో




# రంగంలోకి సునీల్ కనుగోలు

పార్లమెంటు ఎన్నికలపై టీ కాంగ్రెస్ వేగం పెంచింది. పార్లమెంటు నియోజవర్గాల వారిగా మంత్రులు రివ్యూలు చేస్తున్నారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను బేరీజు వేస్తున్నారు. ఇక సునిల్ కనుగోలు టీం సైతం రంగంలోకి దిగింది. సీఎం, మంత్రులతో కనుగోలు బేటి అయ్యి పార్లమెంటు ఎన్నికలపై చర్చలు జరిపారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత.. కాంగ్రెస్ ఎంపీ టికెట్లకు భారీ డిమాండ్ ఉంది. కాంగ్రెస్ టికెట్ల కోసం నేతలు పోటీలు పడుతున్నారు. నియోజవర్గాల వారీగా చూస్తే.. ఎస్సీ రిజర్వ్డ్ స్థానమైన వరంగల్ టికేట్ రేసులో అద్దంకి దయాకర్, సిరిసిల్ల రాజయ్య, దొమ్మాట సాంబయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశం చివరి నిమిషంలో చేజారిన అద్దంకి దయాకర్ వరంగల్ నుంచి దించాలని భావిస్తున్నారు. అదే సమయంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నేత దొమ్మాట సాంబయ్యలు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.

# తెలంగాణకు పరిమితం కానున్న బీఆర్ఎస్

2 లో




రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు. నిన్నటి మాట నేడు మారిపోవచ్చు. నిన్న పరిస్థితి రేపు ఉండకపోవచ్చు. సో.. రాజకీయాల్లో నాయకులకు వ్యూహాలు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. ఇప్పుడు తెలంగాణప్రధాన ప్రతిపక్షం భారత్ రాష్ట్ర సమితికూడా తన వ్యూహాలను మార్చుకున్నట్టు తెలుస్తోంది. పరిస్థితులు ప్రభావాలు.. కీలక అంశాలు.. ఎదురవుతున్న సవాళ్లు.. ఇప్పటికే ముంచెత్తిన కష్టాలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని బీఆర్ ఎస్ తన వ్యూహాన్ని పరిమితం చేసుకుందని పక్కా సమాచారం. తెలంగాణ ఉద్యమం కోసం.. అలుపెరుగని పోరాటం చేసిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రసమితి పార్టీని స్థాపించి.. ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. రాష్ట్రాన్ని సైతం ఇదే పేరుతో సాధించారు. వరుసగా తెలంగాణలో ఆయన అధికారంలోకి కూడా వచ్చారు. అయితే.. రెండో దఫా అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. తన పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే టీఆర్ ఎస్ను కాస్తా.. భారత రాష్ట్రసమితిగా మార్చారు.



# అప్పుడు జై జై.. ఇప్పుడు నై నై...

✍ **జయభేరి, హైదరాబాద్, జనవరి 29 :**

జై కేసీఆర్.. జై కేటీఆర్. తెలంగాణ దేశానికి దారి చూపిస్తోంది. అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తోంది. ఆ పెద్ద బొంద మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ కంటే అన్ని రంగాలలో ముందుంది." అని అన్న వారే.. వంగి వంగి దండాలు పెట్టిన వారే.. ఇప్పుడు దూరమవుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన వారే మేము వేగలేమంటూ బయటికి వస్తున్నారు. పార్టీలో ఉన్న వారే పార్టీ నేతలపై అవిశ్వాసం పెడుతూ తెలంగాణలో సరికొత్త రాజకీయానికి తెరలేపుతున్నారు. ఫలితంగా ప్రతిపక్ష కారు పార్టీకి ఇబ్బందికరమైన మిగతా 2 లో

# ఫిబ్రవరి నెలలో ఉద్యోగల భర్తీకి నోటిఫికేషన్లు




✍ **జయభేరి, హైదరాబాద్ :**

నిరుద్యోగుకులకు నోటిఫికేషన్ను విడుదల చేయాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. ఆర్థికశాఖ ఇచ్చే ఖాళీల ఆధారంగా టిఎస్పిఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ను ప్రకియను ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం ప్రారంభించ నుంది. ఇప్పటికే టిఎస్పిఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డితో పాటు సభ్యులు సైతం బాధ్యతలు చేపట్టగా త్వరలోనే సిఎం వారితో సమీక్ష నిర్వహించనున్నట్లుగా తెలిసింది. అభయ హస్తం హామీల్లో భాగంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఫిబ్రవరి 1 నుంచి డిసెంబర్ 15లోగా పూర్తి చేస్తామని కాం గ్రెస్ హామీ ఇచ్చింది. లోక్ సభ ఎన్నికల కోడ్ అమలులోకి రాక ముందే కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ హామీపై కసరత్తు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారు లను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 5వేల ఉద్యోగాలకు మరో 7 వేల ఉద్యోగాలు కలిపి మొత్తం 12వేల టీచర్ల ఉద్యోగాలకు మెగా డిఎస్సీ వేయాలని రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను ఆదేశించినట్లుగా తెలిసింది.

# ఆ 50 రోజులు..



✍ **జయభేరి, పాట్నా, జనవరి 29:**

దేశవ్యాప్తంగా బిహార్ రాజకీయాల గురించే చర్చ. నిన్న మొన్నటి వరకూ బీజేపీపై సెటైర్లు, విమర్శలతో విరుచుకు పడిన నితీశ్ కుమార్ ఉన్నట్టుండి రాగం మార్చేశారు. మహాఘట్బంధన్లో ఏదీ సరిగా లేదని, మునుపటి బలమే కనిపించడం లేదని తేల్చి చెప్పేశారు. అందుకే రాజీనామా చేసినట్టు వెల్లడించారు. కానీ...అసలు ఇదంతా ఎందుకు జరిగింది..? ఎలా జరిగింది..? అనేవే తెరపైకి వస్తున్న ప్రశ్నలు. బీజేపీ ఏదైనా అప్పటికప్పుడు నిర్ణయం తీసుకోదు. ముందు నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుని చాలా వ్యూహాత్మకంగా ఆట మొదలు పెడుతుంది. బిహార్లోనూ అదే జరిగింది. నితీశ్ యూటర్న్కి రూట్ మ్యాప్ నెల రోజుల క్రితమే రెడీ అయింది. కానీ...ఇప్పటి మిగతా 2 లో

# డీఎంకే.. కాంగ్రెస్ మధ్య.. గ్యాప్



✍ **జయభేరి, చెన్నై, జనవరి 29:**

ఇండియా. కూటమిలోని ఒక్కో పార్టీ కాంగ్రెస్ వరుస పెట్టి విమర్శలు సంధిస్తున్నాయి. ఇప్పటికే జేడీయూ ఏకంగా బీజేపీతో పొత్తుకి సిద్ధమైంది. అటు ఆప్ కూడా కాంగ్రెస్కి దూరంగానే ఉంటుంది. తృణమూల్ కాంగ్రెస్ పరిస్థితీ ఇంతే. ఇప్పుడు మరో కీలక పార్టీ అయిన డీఎమ్కే కాంగ్రెస్పై అసహనం వ్యక్తం చేసింది. కేవలం తమ స్వార్థం కోసం మాత్రమే ఎన్నికల్లో పోటీ చేస్తోందంటూ డీఎమ్కే మంత్రి ఒకరు తీవ్ర విమర్శలు చేయడం సంచలనమవుతోంది. ఆ పార్టీకి మిగతా 2 లో

# ఐఆర్ ఆర్ కేసులో బాబుకు ఊరట



✍ **జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 29**

టీడీపీ అధినేత చంద్రబాబుకు భారీ ఊరట లభించింది. ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. ఇదే కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయని తెలిపింది. జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం పిటిషన్ విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. కనీసం ఈ కేసులో నోటీసులు కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. '2022లో మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## రంగంలోకి సునీల్ కనుగోలు

కాంగ్రెస్ టికెట్ల కోసం నేతలు పోటీలు పడుతున్నారు.నియోజవర్గాల వారీగా చూస్తే.. ఎస్సీ రిజర్వ్డ్ స్థానమైన వరంగల్ టికెట్ రేసులో అద్దంకి దయాకర్, సిరిసిల్ల రాజయ్య, దొమ్మాట సాంబయ్యల పేర్లు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశం చివరి నిమిషంలో చేజారిన అద్దంకి దయాకర్ వరంగల్ నుంచి దించాలని భావిస్తున్నారు. అదే సమయంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నేత దొమ్మాట సాంబయ్యలు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎస్పీ గా పనిచేస్తున్న శోభన్ కుమార్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది.ఎస్సీ రిజర్వ్డ్ స్థానమైన నాగర్ కర్నూల్ సీటును మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ పోటీ పడుతున్నారు. ఎస్టీ స్థానమైన ఆదిలాబాద్ నుంచి యువ నాయకులు నరేష్‌జాదవ్, సేవాలాల్ రాథోడ్ పోటీ పడుతున్నారు. మరో ఎస్టీ స్థానమైన మహబూబాబాద్ టికెట్ ను కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, ఎస్టీ సెల్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆశిస్తుండగా.. పోలీస్ ఆఫీసర్ కాశీరాం నాయక్ సైతం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎంపీ టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దస్వంతి నాయక్ పేరు సైతం బలంగా వినిపిస్తోంది.ఖమ్మం సీటును కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి, ప్రముఖ వ్యాపార వేత్త వీ. రాజేంద్ర ప్రసాద్, మంత్రి పొంగులేటి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీ వి హెచ్ ఆశిస్తున్నారు. అయితే ఇక్కడ నుంచి సోనియా గాంధీని పోటి చేయాలని టీపీసీసీ కోరుతుంది. ఇక హైదరాబాద్ ఎంపీ స్థానంలో ఫిరోజ్ ఖాన్, అజహరుద్దీన్ పేర్లు బలంగా వినిపస్తున్నాయి. అయితే ఎంఐఎంకి చెక్ పెట్టేందుకు పాత బస్తీలో పలుకుబడి ఉన్న ఎంబిటితో పొత్తు పెట్టుకుని టికెట్ కేటాయించే అవకాశాన్ని కాంగ్రెస్ పరిశీలస్తోంది. కరీంనగర్ టికెట్ను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బీసీ సామాజిక వర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, మహిళా నేత నేరెళ్ల శారద ఆశిస్తున్నారు. ఎస్సీ సెగ్మెంట్ నుంచి ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ, మాజీ ఎంపీ ఏ. చంద్రశేఖర్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇక నిజామాబాద్ నుంచి ఆరెంజ్ ట్రావెల్స్ సునీల్ రెడ్డినిర్మాత దిల్ రాజ్ లు టికెట్ పోటీలో ఉన్నారు. కరీంనగర్ నుంచి సాధ్యం కాకపోతే.. నిజామాబాద్ నుంచి బరిలో నిలవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి యోచిస్తున్నారు. మెదక్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఎంపీ విజయశాంతి ప్రయత్నిస్తున్నారు. జహీరాబాద్ టికెట్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్కు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైతం ట్రై చేస్తున్నారు.మల్కాజిగిరి టికెట్ ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు, మేడ్చల్ టికెట్ చేజారిన హరివర్ధన్ రెడ్డి ఆశిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి బరిలో నిలిచేందుకు చాలా మంది నేతలు పోటి పడుతున్నారు. సికింద్రాబాద్ డీసీసీ ప్రసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్, వ్యాపరవేత్త వేణుగోపాల్ స్వామి, ఖైరతాబాద్ డీసీసీ ప్రసిడెంట్ రోహిన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. చేవెళ్ల టికెట్ బీఆర్ఎస్ మాజీ మంత్రికి కేటాయించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. అది వర్క్ అవుట్ కాని పక్షంలో బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ముందు వరుసలో నిలుస్తున్నారు. మహబూబ్ నగర్ నుంచి ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత జీవన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, మాజీ మంత్రి చిన్నారెడ్డి కుమారుడు ఆదిత్య రెడ్డి ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. నల్గొండ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి కే టికెట్ ఖరారు అయినట్లు ప్రచారం జరుగుతోంది. చివరి నిమిషంలో మార్పులు జరిగితే సూర్యాపేట టికెట్ చేజారిన పటేల్ రమేష్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలున్నాయి.ఇక భువనగిరి టికెట్ కోసం టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. వరంగల్ డీసీసీ మాజీ అధ్యక్షుడు జంగారెడ్డి, బీసీ కోటాలో ఉన్నా కైలాష్‌నేతలు సైతం టికెట్ కోసం పట్టుబడుతున్నారు. ఇలా తెలంగాణలోని అన్ని పార్లమెంటు స్థానాల కోసం కాంగ్రెస్ లో టికెట్ల పోటీ తీవ్రంగా ఉంది. ఎవరి ప్రయత్నాల్లో వారుంటే.. సునీల్ కనుగోలు సర్వేల ఆదారంగానే టికెట్లు ఖరారు చేస్తమంటున్నారు హస్తం పెద్దలు.

## తెలంగాణకు.. బీఆర్ఎస్

రాష్ట్రాన్ని సైతం ఇదే పేరుతో సాధించారు. వరుసగా తెలంగాణలో ఆయన అధికారంలోకి కూడా వచ్చారు. అయితే.. రెండో దఫా అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. తన పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే టీఆర్ ఎస్ను కాస్తా.. భారత రాష్ట్రసమితిగా మార్చారు. ఈ పార్టీని దేశవ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకువచ్చి 2024 పార్లమెంటు ఎన్నికల్లో ఇతర ప్రాంతీయ పార్టీలను కూడగట్టి 'తృతీయ పక్షం' ఏర్పాటుకు వ్యూహం సిద్ధం చేశారు. ఈ క్రమంలో కర్ణాటక, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర సహా బీహార్, ఉత్తరప్రదేశ్లలో తనతో కలిసి వచ్చే వారిని కలుపుకొని ముందుకు సాగాలని భావించారు. మొత్తంగా కేంద్రంలోని బీజేపీ సర్కారుపై ఒక పెద్ద యుద్ధమే ప్రకటించారు. ఇతర పార్టీలకు కూడా ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలోనే తమిళనాడుకు ఒకటికి పదిసార్లు కేసీఆర్ వెళ్లారు. ఇక, మహారాష్ట్రకు కూడా ఇలానే పయనమయ్యారు. తన వ్యూహాలను వివరించి.. జాతీయ స్థాయిలో మోడీ ప్రభుత్వంపై పోరాడదామన్నారు. జాతీయ స్థాయిలో చక్రం తిప్పాలని అనుకున్న మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీని కేవలం రాష్ట్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలి సింది. శుక్రవారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో అంతర్గతంగా ఈ నిర్ణయం వైపే కేసీఆర్ మొగ్గు చూపినట్టు విశ్వసనీయ సమాచారం. మాజీ సీఎం కుమార్తె కవితపై లిక్కర్ కేసు ఉండడం, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై అవినీతి మరకలు పడిన దరిమిలా.. దూకుడు తగ్గిస్తేనే మంచిదని సార్ నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. మొత్తానికి బీఆర్ ఎస్ .. ఈ సారికి తెలంగాణకే అందునా.. 17 పార్లమెంటుస్థానాల్లో కేవలం 16 స్థానాల(ఒకటి ఎంఐఎంకు ఇస్తారు)కే పరిమితం కానుంది. అయితే.. కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం.. పార్టీ భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. ఇప్పుడు పోటీ చేయకపోతే.. మరో ఐదేళ్లపాటు ఎదురు చూడడంతోపాటు అప్పటికి పరిస్థితులు ఎలా మారతాయో కూడా ఊహించలేమని కూడా వారు చెబుతున్నారు.

## అప్పుడు జై జై..

వాతావరణం ఏర్పడుతోంది.. ఎన్నికల్లో ఓటమి, కెసిఆర్ తుంటి ఎముక విరగటం, ఇప్పుడేమో వరుస అవిశ్వాసాలతో ఆ పార్టీలో ఒక్కసారిగా నైరాశ్యకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి.అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితి అలియాస్ భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయంగా ఎన్నో ఎత్తులు వేసింది. ఎక్కడైనా విపక్షాలు గెలిచే అవకాశం ఉన్నచోట నిబంధనలకు వక్ర భాష్యం చెప్పింది. తను చెప్పిందే వేదం అనేలాగా చివరికి అవిశ్వాసం కూడా పెట్టకుండా పురపాలక చట్టంలో మార్పులు చేర్పులు తీసుకొచ్చింది. అయితే అప్పట్లో గవర్నర్ దీనికి ఆమోదముద్ర వేయలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ ఓడిపోవడంతో ఆ పార్టీ నాయకుల్లో కొంతమందికి అపరిమితమైన స్వేచ్ఛ వచ్చినట్టు అనిపించింది. ఇన్నాళ్లు మూగబోయిన వాళ్ళ గొంతుకకు సరికొత్త శక్తి సమకూరినట్టయింది. అందుకే మొన్నానిన్నటిదాకా ఇబ్బంది పెట్టిన సొంత పార్టీ నాయకత్వంపై అవిశ్వాసం అనే రగల్ జెండా ఎగురుతోంది.భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు దాదాపు 100 మున్సిపాలిటీలలో విజయం సాధించింది. దాదాపు అన్ని కార్పొరేషన్లు కూడా దక్కించుకుంది. అప్పుడు అధికారంలో ఉంది కాబట్టి.. పైగా అధిష్టానం ఎవరు చెబితే వారే మునిసిపల్ చైర్మన్ లేదా కార్పొరేషన్ చైర్మన్ అయ్యారు. ప్రభుత్వ అండదండలు ఉండడంతో వారు రకరకాల జిమ్మిక్కులు ప్రదర్శించారు. అది సొంత పార్టీ లోని కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు రుచించలేదు. అదే విషయాన్ని అప్పట్లో కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తే.. ఆయన అత్యంత తెలివిగా మునిసిపాలిటీలు లేదా నగర కార్పొరేషన్లలో అవిశ్వాసం పెట్టడానికి వీలు లేకుండా ఒక చట్టాన్ని రూపొందించారు. దానిని శాసనసభలో ఆమోదించి గవర్నర్ వద్దకు పంపారు. గవర్నర్ దీనికి ఆమోదముద్ర వేయలేదు. అయితే అప్పట్లో ఈ చట్టం పై నమస్తే తెలంగాణ గవర్నర్ వ్యతిరేక కోణంలో వార్త రాసింది. సరే ఆ విషయం పక్కన పెడితే.. ఇప్పుడు అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావటం.. భారత రాష్ట్ర సమితి ఏలుబడిలో ఉన్న పురపాలకాలు, నగర పాలకాల్లో రాజ్యమేలిన అవినీతి, అవకతవకలకు సంబంధించి విషయాలు వెలుగు చూడటం.. సొంత పార్టీ నాయకులు దీనిని బయట పెట్టడం.. అవిశ్వాసం రూపంలో తమ అసంతృప్తిని వెళ్ళగక్కుతుండటంతో భారత రాష్ట్ర సమితి అధినాయకత్వం ఇబ్బంది పడుతోంది. దీని తెర వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ.. అసలు అవిశ్వాసం పెడుతోందే భారత రాష్ట్ర సమితి నాయకులు కావడంతో.. కారు పార్టీ చేసే ఆరోపణలకు విలువ లేకుండా పోతుంది. నల్లగొండ, పాలమూరు, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఇప్పటికే పలు అవిశ్వాస తీర్మానాలు తెరపైకి వచ్చాయి. అంటే చూడబోతే 100 మున్సిపాలిటీలు గెలుచుకున్నామనే ఆనందం భారత రాష్ట్ర సమితిలో లేకుండా పోతోంది. అయితే దీనంతటికి కారణం అప్పటి ప్రభుత్వ పెద్దలు వ్యవహరించిన తీరే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఉపద్రవాన్ని నివారించేందుకు కేటీఆర్ ఏం చేస్తారు? కెసిఆర్ ఎలాంటి ప్రణాళిక అమలు చేస్తారు? కాలం గడిస్తే తప్ప ఈ ప్రశ్నలకు సమాధానం లభించదు.

కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్

# రగులుతున్న రాజకీయం.. మంట పెట్టే వారెవరు!?

**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత ఎన్నికలు ఒక చరిత్రనే సృష్టించాయి. తెలంగాణ రాష్ట్రం తెచ్చిన తర్వాత రెండు దఫాలుగా కేసీఆర్ ప్రభుత్వం కొలువు తీరింది... మూడవసారి కూడా మేమే అధికారంలోకి వస్తాం అని అనుకున్న కేసీఆర్ అండ్ టీం బొక్క బోర్లా పడింది... ఏకంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తర్వాత మూడవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు... ఇంత వరకు బాగానే ఉంది సరిగ్గా రెండు నెలలు కాకముందే తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు రాజకీయ దుమారం రేగుతోంది!? రాజకీయ మంటను రగిలిస్తున్నది ఎవరు? అభివృద్ధి సంక్షేమం కావాలా అలసడులు నిరసనలు సమ్మెలు ఇలాంటివి కావాలా? అనే విషయం తెలంగాణ ప్రజల్లో సర్వత్ర రగులుతోంది... ఇదే విషయంపై 'జయభేరి' చేసిన సర్వే ప్రకారం కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ....**




**జయభేరి, హైదరాబాద్ :**

మూడవ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుండి 6 గ్యారంటీ పథకాల్లో ప్రకటించిన ప్రకారంగా మొట్టమొదట ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించారు.. అలాగే మరికొన్ని పథకాలను ముందుగా ప్రకటించిన విధంగా 100 రోజుల్లో కచ్చితంగా అమలు చేస్తాం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అనేక విధాలుగా ఆదేశాలను జారీ చేస్తూ వస్తుంది... ఇలా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తున్న తరుణంలో.. ప్రతిపక్షంలో కూర్చున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రథసారధికి కంటిమీద కునుకు లేకుండా పోతుంది... పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కేటీఆర్ ససివిరా కాంగ్రెస్ పాలనను సీఎంగా రేవంత్ రెడ్డిని అంగీకరించడం లేదు... కేటీఆర్ అంగీకరించిన అంగీకరించకపోయినా పెద్ద ఒరిగింది ఏమీ లేదు... ఇక్కడ వస్తున్న ప్రస్తుత సమస్య రాజకీయ దుమారాన్ని రేపుతున్నది ఎవరు అనే ప్రశ్న ప్రజలందరికీ ఇప్పటికే అర్థమవుతుంది... మొన్నటికి మొన్న ఆటోల్లో ప్రయాణించి సెలబ్రిటీగా ఆటో వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్న కేటీఆర్ గత తొమ్మిదేళ్ల పాలనలో ఎప్పుడన్నా ఆటోవాలా గురించి ఆలోచించారా? వారి సంక్షేమం గురించి గానీ బడ్జెట్లో వారికి కొంత నిధులను కేటాయింపుగాని గృహ సౌకర్యంగానే ఇలాంటివి ఏమైనా అందించారా అనేది సబ్బండ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. ఇది సరే.. ఇక ఇప్పటికే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో విజయం సాధించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వరుసగా సీఎం రేవంత్ రెడ్డిని కలవడం కేటీఆర్ కి మింగుడు పడడం లేదు... అదే వరుసలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కలవడం మరీ మింగుడు పడడం లేదు కేటీఆర్ కి... దీన్ని ఆసరా చేసుకొని సిరిసిల్ల సభలో కేటీఆర్ మాట్లాడుతూ పోయేవాళ్లు పోనీ వచ్చేవాళ్ళు రాని ఒంటరిగా ఉన్నప్పుడే గులాబీ కండువా తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చింది.. ఎవ్వరు ఉన్న ఎవ్వరు లేకున్నా కొత్త నాయకులను మళ్లీ తయారు చేస్తాం దానికి నేనే బాధ్యత తీసుకుంటాను అని అన్న కేటీఆర్ మాటల్లోని అంతరార్థం పరిశీలిస్తే... మరో ఐదేళ్లు తన తండ్రి బాధ్యతను పూర్తిగా తీసుకొని ఎలాగైనా ప్రజా మద్దతును కూడగట్టుకుని సీఎం కావాలనే ఆశ ఆది నుంచే మొదలు పెడుతున్నాడు.. నిజానికి రాజకీయాల్లో శత్రువులు గాని మిత్రులు గాని ఉండరు అనేది నగ్నసత్యం జగమెరిగిన నిజం.. మరి ఇలాంటి రాజకీయాల్లో కనీసం పరిజ్ఞానం రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. వచ్చిన తెలంగాణకు అడ్డుపడి డిసెంబర్ 9నటి ప్రకటన తర్వాత తెలంగాణ ఆత్మహత్యల పర్వానికి తెరతీసింది ఎవరు? ఇలాంటి ఎన్నో సంఘటనలకు అవకాశం కల్పిస్తున్న తరుణంలో కేటీఆర్ మధ్యలో వచ్చి నేను తెలంగాణ ఉద్యమంలో ఉన్నాను నాది తెలంగాణ అని చెప్పుకొచ్చిన కల్వకుంట్ల తారక రామారావు మీ విద్యాభ్యాసం మీ చదువు మీ విజ్ఞానం ఎక్కడెక్కడ పెరిగిందో ఈ తెలంగాణ ప్రజలకు తెలియదా? అని తెలంగాణ ప్రజలు ఒకరికి ఒకరు గుసగుసలు పెట్టుకుంటూనే ఉంటున్నారు...

అయ్యో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత



**అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డిని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిస్తే అంత పాపం చేసినట్టా? ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు కలవకూడదా? అయినా ఎన్నికల వరకే ఈ వాదోపవాదాలు ఒక్కసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎంగా రేవంత్ రెడ్డి ఎందుకు బిఆర్ఎస్ పార్టీ నేతలకు ముఖ్యమంత్రిగా కనబడడం లేదు? ఒక్క కేటీఆర్ కి సీఎంగా రేవంత్ రెడ్డి నచ్చడం లేదు అంటే మిగతా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవం కాబట్టి అందుకే కలిసారేమో.... ఏమో గుర్రం ఎగరవచ్చు!?**

లేదా.. ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి తమ నియోజకవర్గ సమస్యలను తెలియజెప్పడం అంత నేరమా!? అంటే ఇక్కడ మీడియా వక్రీకరిస్తుందా? అదిగో ఫలానా ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిశాడు అనే వార్తను మూడో మనిషి చెప్పినట్టుగా ఇంత రాద్ధాంతం చేయడం దేనికి? కనీస జర్నలిజం విలువలు మరిచిన మీడియా గీత దాటుతోందా? అన్న సందేహాలు ఉత్పన్నం అవుతున్నాయి...

ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తీసుకునే నిర్ణయాలపై హాట్ కామెంటును చేస్తూ కేటీఆర్ మరోసారి రాజకీయాల్లో చురుకైన నేతగా ఎదగాలనే ఉద్దేశంతో ఆయన దానికి కాని దానికి రాజకీయ దుమారాన్ని లేపుతున్నారని ఆరోపణలు ఆ నోట ఈ నోట తెలంగాణ నిండా వినిపిస్తూనే ఉన్నాయి.... అయినా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేటీఆర్ ది చాలా చిన్న పాత్ర... ఉద్యమం జరిగే రోజుల్లో మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన వారిలో ఒక్క కేసిఆర్ నే కాదు... కెసిఆర్ తో పాటు, గాదె ఇన్నయ్య.. ఈటెల రాజేందర్ స్వర్గీయ టైగర్ నరేందర్ లాంటి సీనియర్ నేతలు కేసీఆర్ తో ఆనాడు జతకట్టి తెలంగాణ రాష్ట్రం కొరకు ఒకటయ్యారు...

తెలంగాణ ఉద్యమంలో ఎంత మందిని తొక్కుకుంటూ నెట్టేస్తూ వాడుకుంటూ ఏదో ఒక విధంగా తెలంగాణ కనీసం రెండు నెలలు కూడా కాలేదు అప్పుడే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయకపోతే నిలదీయండి ధర్నాలు చేయండి గొడవలు చేయండి అన్నట్టుగా రాజకీయ టుమారో రేపడానికి ముఖ్య కారణం అధికారం పోయిందని అక్కసు కనిపిస్తుంది కానీ ప్రతిపక్ష నేతగా గౌరవ మర్యాదను కాపాడుకోలేక పోతున్నారు అని మరి కొంతమంది అభిప్రాయం...

వంద రోజులు ఆరు గ్యారెంటీ పథకాలు ఎలాగైనా అమలు పరుస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చెబుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని ఏదో ఒక విధంగా అడ్డుకోవడమే లక్ష్యంగా రాజకీయ దుమారాన్ని రేపుతున్న నేతలు ప్రతిపక్షంలో ఉన్నారు ప్రజలకు ఆమోదయోగ్యంగా మాట్లాడాలి అనే విషయం తెలుసుకోవాలి కానీ ప్రతి విషయాన్ని అవసరంగా మలుచుకొని దుమారం రేపాలని చూస్తే గతంలో సీఎం రేవంత్ రెడ్డి 100 అడుగుల్లోకి తొక్కేస్తాం అన్న మాటలు రుజువైతాయో ఏమో అని కాంగ్రెస్ కార్యకర్తలు ఒకరికొకరు చెవుల్లో చెప్పుకుంటున్నారు... తొందరెందుకు సుందర వదన ముందుంది ముసళ్ళ పండుగ అని అనుకుని కాస్త ప్రభుత్వం చేసే పనుల్లో అవినీతి అక్రమాలు భూకబ్జాలు ఏమన్నా దొరకకపోతే అని చూడొచ్చు కదా కాస్త ఓపిక పట్టొచ్చు కదా అని వాదన కూడా లేకపోలేదు... ఏది ఏమైనా సుందరానికి తొందరెక్కువ అన్న విధంగానే ప్రతిపక్ష పార్టీలో కూర్చున్న టిఆర్ఎస్ పార్టీ నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే కాస్త ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తే బాగుంటుంది అని సామాజిక వాదుల వాదన... అందుకనే కాస్త ఓపిక పట్టండి సారు అని అంటూ సదరు టిఆర్ఎస్ కార్యకర్తలే ఒక్కొక్కరుగా పార్టీని విడిపోయే ప్రమాదము లేకపోలేదు... అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డిని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిస్తే అంత పాపం చేసినట్టా? ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు కలవకూడదా? అయినా ఎన్నికల వరకే ఈ వాదోపవాదాలు ఒక్కసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎంగా రేవంత్ రెడ్డి ఎందుకు బిఆర్ఎస్ పార్టీ నేతలకు ముఖ్యమంత్రిగా కనబడడం లేదు? ఒక్క కేటీఆర్ కి సీఎంగా రేవంత్ రెడ్డి నచ్చడం లేదు అంటే మిగతా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవం కాబట్టి అందుకే కలిసారేమో.... ఏమో గుర్రం ఎగరవచ్చు!?

ఇప్పటికైనా రాజకీయ దుమారం లేపకుండా ప్రజా సమస్యలపై ప్రజా సంక్షేమంపై ప్రజా అవసరాలపై ప్రజా ఇబ్బందులపై దృష్టి సారించి కనీసం అధికారంలో ఉన్నప్పుడు ప్రజల మద్దతును కూడగట్టుకోలేదు ఇప్పటికైనా ప్రతిపక్షంలో కూర్చుని ప్రజా సమస్యలపై గళం విప్పండి అంటూ గద్దె పెడుతున్నారు తెలంగాణ ప్రజలు.... సర్లే రాజకీయమంటే సందు దొరికినప్పుడే గుద్ది మెడలు వంచడం అన్నట్టేమో ఎప్పుడు సందు దొరుకుతుందా అని చూస్తున్న ప్రతిపక్ష నేతలకు సీఎం రేవంత్ రెడ్డి చాన్సే ఇవ్వడం లేదు ఏకంగా కుల గణన చేస్తూ అనేక రకాలుగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత చేరువవుతున్న ఈ తరుణంలో ప్రతిపక్ష పాత్రలో కూర్చున్న టిఆర్ఎస్ నేతలు ఆ టీం లీడర్ కాస్త ఆలోచించండి సార్ అని అంటున్నారు తెలంగాణ ప్రజలు.....



...✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, కవి, సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

## ఆ 50 రోజులు..

వరకూ అది సీక్రెట్గానే ఉండిపోయింది. "నితీశ్కు ఎంట్రీ ఇచ్చే అవకాశమే లేదు" అని తేల్చి చెప్పిన బీజేపీ ఉన్నట్టుండి ఆయనకు రెడ్కార్పెట్ వేసి మరీ ఎందుకు ఆహ్వానించింది..? బీజేపీతో పొత్తు పెట్టుకునేదే లేదంటూ మండిపడిన నితీశ్ కుమార్ ఇప్పుడు మళ్లీ అదే గూటికి ఎందుకు వెళ్తున్నారు..? మహాఘట్బంధన్లో సమస్యలున్నాయన్నది పైకి చెప్పే కారణం. అసలు సంగతి వేరే ఉందన్న వాదన వినిపిస్తోంది. ఈ యూటర్న్ ప్లాన్ అంతా కేంద్రహోం మంత్రి అమిత్షా సిద్ధం చేసినట్టు సమాచారం. సరిగ్గా 50 రోజుల క్రితం..అంటే 2023 డిసెంబర్ 10వ తేదీన అమిత్షా, నితీశ్ కుమార్ ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. 2022లో NDAతో తెగదెంపులు చేసుకున్న తరవాత ఇద్దరూ ఎదురు పడింది అదే తొలిసారి. ఆ తరవాతే బిహార్లో రాజకీయాలు మారడం మొదలైంది. ..డిసెంబర్ 29న అంటే...అమిత్షా, నితీశ్ కలుసుకున్న 19 రోజుల తరవాత నితీశ్ కుమార్ జాతీయ స్థాయి భేటీకి పిలుపునిచ్చారు. ఆ సమయంలో జాతీయ అధ్యక్షుడి పదవిని తానే చేపట్టారు. అప్పటి వరకూ ఆ బాధ్యతలు నిర్వర్తిస్తున్న లలన్ సింగ్ని పక్కన పెట్టేశారు. ఆయన అధ్యక్షుడు అయిన తరవాత నుంచే అసలు కథంతా మొదలైంది. 15 రోజుల తరవాత నితీశ్ యూటర్న్ ప్లాన్ అమలు చేశారు. ఆ తరవాత మీడియా చాలా సార్లు అమిత్షాని బిహార్ రాజకీయాల గురించి ప్రశ్నించింది. నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీతో పొత్తు పెట్టుకుంటారా..? అని అడిగితే "మా మధ్య అలాంటి చర్చేమీ జరగలేదు. ఒకవేళ అలాంటి ప్రతిపాదన ఏదైనా వస్తే తప్పకుండా పరిశీలిస్తాం" అని సమాధానమిచ్చారు. ఈ సమాధానంతో నితీశ్ బీజేపీతో కలిసిపోతారన్న ప్రచారం ఇంకాస్త బలపడింది. ఇదంతా కేవలం 50 రోజుల్లో జరిగిందే. ఇండియా. కూటమిలో యాక్టివ్గా ఉన్న నితీశ్ని తమవైపు లాగేసుకుంటే ఆ కూటమి బలహీనపడుతుందని బీజేపీ ఇలా ఎత్తుగడ వేసిందన్నది కొందరి విశ్లేషణ.

## డీఎంకే.. కాంగ్రెస్...

మునుపు ఉన్న బలం లేదని, ఎప్పుడో బలహీనపడిపోయిందని స్పష్టం చేశారు డీఎమ్కే మంత్రి రాజా కన్నప్పన్. ఇది కేవలం ఆయన ఒక్కరి అభిప్రాయమా..? లేదంటే నిజంగానే డీఎమ్కే, కాంగ్రెస్ మధ్య విభేదాలు తలెత్తాయా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. "కాంగ్రెస్ కేవలం తన స్వార్థమే చూసుకుంటోంది. కేవలం సీట్లు గెలుచుకోవాలనే ఉద్దేశంతోనే పార్టీని నడుపుతోంది. దీని వల్ల ఏం ఉపయోగం..? ఓ ఐడియాలజీతో ఉండాలి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఏమీ లేకుండా పోటీ చేస్తానంటే ఎలా..? ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఆ పార్టీకి అన్నీ గుర్తొస్తాయి. ఈ ఫార్ములా పెద్దగా వర్కౌట్ అవ్వదు. ప్రజలు కూడా హర్షించరు. బీజేపీ చాలా చరిత్ర ఉన్న పార్టీయే కావచ్చు. కానీ అప్పటంత బలం ఇప్పుడు లేదు"అటు తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎమ్కే చీఫ్ ఎమ్కే స్టాలిన్ మాత్రం కాంగ్రెస్తో కలిసి నడిచేందుకే ఆసక్తి చూపిస్తున్నారు. ఎవరూ కూటమిలో అనవసరమైన విభేదాలు సృష్టించొద్దని నేతలకు సూచిస్తున్నారు. దీని వల్ల ఓట్లు చీలిపోయి బీజేపీకే మేలు జరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

సీట్ల కేటాయింపు అంశం మా వ్యక్తిగతం. వేరే పార్టీ వారు మాకు ఆఫర్ ఇవ్వడం ఎందుకు? మాతో చర్చిస్తే అప్పుడు ఆలోచిస్తాం అని ఇప్పటికే మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరం వెంటనే ఆమె మాట మార్చి.. తాము ఒంటరిగానే బరిలో దిగుతున్నట్టు స్పష్టం చేశారు. కాగా, బెంగాల్ రాష్ట్రంలో మొత్తం 47 పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో కనీసం 10 స్థానాల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కానీ, మమతా బెనర్జీ మాత్రం రెండు కన్నా ఎక్కువ సీట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఈ దిశగా కొన్నాళ్ల నుంచి వివాదం రగులుతూనే ఉంది. ఇప్పుడు ఈ వివాదం మరింత పెరిగి, చివరకు సీఎం బెనర్జీ ఒంటరి పోరును ప్రకటించడం గమనార్హం. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సీట్ల షేరింగ్పై మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 13 పార్లమెంటు స్థానాల్లోనూ తామే(ఆప్) ఒంటరిగా పోటీ చేయనున్నట్టు ఆయన చెప్పారు. అంతేకాదు.. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా తుది దశకు చేరుకుందని సీఎం మాన్ చెప్పారు.

## బాబుకు ఊరట

ఈ కేసుపై ఎస్ఎల్ పీ దాఖలైంది. అందువల్ల 17ఏ నిబంధన వర్తిస్తుందా.?' అని ప్రశ్నించింది. విభిన్న అభిప్రాయాలతో ఇచ్చిన తీర్పునకు, ఈ కేసుకూ సంబంధం ఉందా అని ఆరా తీసింది. సెక్షన్ 420 కింద కూడా దర్యాప్తు జరుగుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లగా.. అది ఎలా వర్తిస్తుందని ధర్మాసనం ప్రశ్నించింది. చంద్రబాబుకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న ఇతర కేసుల వివరాలను ధర్మాసనం కోరగా.. ఆయన తరఫు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా అందజేశారు. అన్ని వివరాలను పరిశీలించిన సర్వోన్నత న్యాయస్థానం.. మిగిలిన కేసుల్లోనూ సాధారణ బెయిల్ మంజూరైంది కదా అని ప్రభుత్వ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. కొన్ని కేసుల్లో సాధారణ, మరికొన్ని కేసుల్లో ముందస్తు బెయిల్ వచ్చిందని చెప్పారు. ఐఆర్ఆర్ కేసులో సహ నిందితులు బెయిల్ పై ఉన్నప్పుడు చంద్రబాబు కూడా బయట ఉంటే నష్టమేంటని ప్రశ్నించిన ధర్మాసనం.. వారిపై ఉన్న ఉత్తర్వులు ఆయనకూ వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను తోసిపుచ్చింది. ఏపీ రాజధాని అమరావతి చుట్టూ ఇన్నర్‌రింగ్ నిర్మాణం చేపట్టాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. మాస్టర్ ప్లాన్లో భాగంగా భూసేకరణ చేపట్టింది.

# డివిజన్లో సిమెంటు రోడ్ల పనులు ప్రారంభం

జయభేరి, ఉప్పల్ :

నాచారం డివిజన్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా వేయనున్న సిమెంటు రోడ్లకు స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. నాచారం ప్రధాన రహదారి నుండి సెంటు పీటర్ స్కూల్స్ కుండా ఇంద్రానగర్ కు వెళ్లే దారి శాంతి గార్డెన్స్, హెచ్ఎంటి నగర్ వీధి నెంబర్ 3 లలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు కోటి 30 లక్షల రూపాయల పనులు ప్రారంభించడం జరిగింది. వార్డు కార్యాలయం నుండి నాచారం బార్డర్ ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్, కళ్ళు కాంపౌండ్ నుండి నాచారం భక్త సమాజం వరకు 70 లక్షల రూపాయల వ్యయంతో కొత్త సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిహెచ్ఎంసి కోఆప్షన్ నెంబర్ విద్యా స్రవంతి, టిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున గౌడ్, మల్లేష్ యాదవ్, అశ్వద్ధామ రెడ్డి, రామకృష్ణ, దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, విటల్ యాదవ్, చంద్రశేఖర్, యాదగి,రి కట్ట బుచ్చన్నగౌడ్, మారయ్య మక్బూల్ అషూ, పాండు నాయక్, ప్రీతి రెడ్డి, గుండు రమేష్, స్వామి, భూపాల్ రెడ్డి, టేకి రాజశేఖర్, మారయ్య, లక్ష్మణ్, గడ్డం శీను, రమణారెడ్డి, లడ్డు శి,వ కార్డు శ్రీను, రామచందర్, జంగం అశోక్, దానం నర్సింగ్ రావు, రాజేష్, విజయ్, చందర్, భాను, అశోక్, సీనియర్ సిటిజన్లో సాయిబాబా, ప్రేమ్ కుమార్ గౌడ్, సత్యనారాయణ, బిక్షపతి, పాండుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమ్ లాల్ నాయక్ కు సన్మానం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

జయభేరి, ఉప్పల్ :

హబ్సిగుడా లో నివాసముంటున్న పద్మశ్రీ అవార్డు గ్రహిత కేతావత్ సోమ్ లాల్ నాయక్ కు ఈ రొజు గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి వారి ఇంటికి వెళ్లి సన్మానించారు. తాజాగా పద్మ పురస్కారాలలో సాహిత్య రంగాలలో ఈయనకు పద్మశ్రీ దక్కింది. హిందువుల పవిత్ర గంథం భగవత్ గీతను బంజారా భాషలోకి అనువదించటంతో ఈ పురస్కారం దక్కింది. 16 నెలల పాటు కృషి చేసి భగవత్ గీత లొని 701శ్లోకాలను ను బంజారా బాషా లోకి అనువదించారు. SBI బ్యాంక్ లో ఉద్యోగం చేస్తూ పదవి విరమణ చేసిన ఈయన బంజార జాగృతి జాతి కోసం 250 కి పైగా పాటలు రాసారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ చారి, కాలేరు జై నవీన్, లింగా నాయక్, రవి నాయక్, కైలాష్ పతి గౌడ్, సంపత్ తిప్పని, సంజయ్ జైన్, హరీష్, రాధికా తదితరులు పాల్గోన్నారు.



## గ్రామస్తునికి ఆర్థిక సాయం అందించిన ఎంపిటిసి నాగరాజు

జయభేరి, జనవరి 29 :

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వాటర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న బట్టు ఆంజనేయులు సతీమణి ఇటీవల మృతి చెందారు. కాగా ఆమె దశదిన కర్మలో భాగంగా ఖర్చుల నిమిత్తం గ్రామ ఎంపిటిసి పారుపల్లి నాగరాజు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటస్వామి, సింగం భాస్కర్, కటికల గోపి, యాదగిరి, జనార్దన్, పాండు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు చెరువు కబ్జాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి

జయభేరి, మేడిపల్లి, జనవరి29:

మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల కబ్జాలపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పెద్ద చెరువు, పులి చేరుకుంట, పోచమ్మ చెరువు, పర్వతాపురం మేడిపల్లి సిపిఆర్ఐ పెద్ద చెరువు, చెరువు శిఖములో ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా మేడిపల్లి 62 సర్వే నెంబర్ లో గల పార్కు


TELANGANA PRADESH CONGRESS COMMITTEE

స్థలాలు కబ్జాకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. దీనివల్ల కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాలు, పార్కు స్థలాలు, ప్రజల అవసరాలకు లేకుండా అన్యాక్రాంతం కావడంతో ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుచున్నదని పేర్కొన్నారు. కనుక ప్రభుత్వం వెంటనే పైన పేర్కొన్న చెరువులలో పార్కు స్థలాలలో అక్రమ నిర్మాణాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాలు కాపాడాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు సర్వే నెంబర్ 32, 7, 80, 79, 78 మేడిపల్లి చెరువు సర్వే నెంబర్ 27/పి, 54/పి, 52/పి, 50/పి, 48/పి, 29/పి మేడిపల్లి సర్వే నెంబర్ 62,పర్వతాపురం సర్వే నెంబర్ 101, 102ఆక్రమణకు గురి అయినాయి.వెంటనే అక్రమ నిర్మాణాలు ఆపివేసి, దానికి సహకరించిన అధికారులపై, పాలకమండలిపై తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.



## కాలనీలలో అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన

జయభేరి, కాప్రా :

కాప్రా సర్కిల్ 1 కాప్రా డివిజన్ నందు ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి సిందూర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీలలో అంతర్గత CC రోడ్లకు శంకుస్థాపన చేసారు. మొత్తం పనులకు రూ. 2 కోట్లు, కాలనీలు సిందూర్ కాలనీ, వినాయక్ నగర్, యశోదమ్మ కాలనీ, శ్రీ చక్ర ఎన్క్లేవ్. కాలనీ ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే బి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి రానున్న రోజుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ వర్క్స్, పార్కులు, కమ్యూనిటీ హాల్ పెండింగ్లో ఉన్న పనులను చేపడతామని, ప్రజల ఫిర్యాదులపై అవసరమైన సమయంలో స్పందిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో జీహెచ్ఎంసీ పనులకు సంబంధించిన సమస్యలను కార్పొరేటర్ పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్లతో పాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ కేడర్ పాల్గొన్నారు.

## మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి అభినందన సభ

- సభకు పెద్ద ఎత్తున నాయకులు హాజరు కావాలి
- శామిర్ పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్



జయభేరి, జనవరి 29 :

మేడ్చల్ ఎమ్మెల్యే గా మరోసారి గెలుపొందిన మల్లారెడ్డికి అభినందన సభ ఏర్పాటు చేయనున్నట్లు శామిర్ పేట్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విలసాగరం సుదర్శన్ తెలిపారు. ఈ నెల 30న శామిర్ పేట్ మండలం అలియాబాద్ క్రాస్ రోడ్ లో గల సీఎంఆర్ కన్వెన్షన్ హాలులో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి శామిర్ పేట్ మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జయభేరి, శామీర్ పేట్ :

జిల్లా మేడ్చల్, మండలం శామీర్ పేట్, గ్రామం కొల్తూరు గ్రామ సర్పంచ్ నీలా శిల్పా యాదగిరి ఆధ్వర్యంలో సోమావారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడము జరిగినది. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో ప్రజలు పాల్గొనడము జరిగింది. ఈ వైద్య శిబిరంలో 133 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగినది, ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 56 మందిని రిఫర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిభిర కార్యక్రమంలో డాక్టర్లు ఒమార్, అభిషేక్,కావ్య , జాహ్నవి, దివ్య, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ , శ్రావణి లు పాల్గొనడం జరిగింది.






పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి **HMWS &SB** నూతన మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్. తిరుపతికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య, **AE** బిక్షపతి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బదిలీపై వెళ్తున్న శ్రీమతి రమ్య ని సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.

జయభేరి, మేడిపల్లి

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



జయభేరి, చందంపేట :

చందంపేట మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కేతవత్ రమేష్ నాయక్ కుమారుడు రక్షిత్ రాథోడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని రక్షిత్ రాథోడ్ ని ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలి

- అలియబాద్ లో బీఆర్ఎస్ పార్టీ కృతజ్ఞత సభలో పాల్గొన్న సత్యవతి రాథోడ్




జయభేరి, జనవరి 29 :

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయ కేతనం ఎగురవేయడంతో శామిర్ పేట్ మండలం అలియబాద్ లోని సీఎం ఆర్ కన్వెన్షన్ హాలులో కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడి పోయినందుకు కార్యకర్తలు నిరుత్సాహ పడవద్దన్నారు. ఓటమికిగల కారణాలు విశ్లేషించుకొని రాబోయే ఎన్నికల్లో గెలిచేందుకు కృషి చేయాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పటిష్టంగా ఉందన్నారు. మల్లారెడ్డి వరుసగా ఎమ్మెల్యే గా గెలిపొందడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు డాక్టర్ భద్రా రెడ్డి, మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లు దీపికా నర్సింహా రెడ్డి, లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ శైలజ విజేయందర్ రెడ్డి, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నందారెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,మేడ్చల్ మండలం సర్పంచ్ లు,మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.






## కొత్త పాస్ బుక్ కేటాయించాలి

- కలెక్టర్ కార్యాలయంలో ఓ దళిత రైతు వినతి

జయభేరి, జనవరి 29 :

తాను సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న పొలానికి కొత్త పాస్ బుక్ కేటాయించాలని ఓ దళిత రైతు బత్తుల సత్తమ్మ కోరారు. తనకు కొత్త పాస్ బుక్ కేటాయించి ఆదుకోవాలని విన్నవిస్తూ సోమవారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ లాల్ గడి మలక్ పేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 663 లో 3 ఎకరాల ప్రభుత్వ భూమి అప్పటి ప్రభుత్వం 8/504/94 పట్టా సర్టిఫికెట్ ఇచ్చింది. 8/3275/97 ప్రకారం పట్టాదారు పాస్ బుక్కు మంజూరి చేసినట్లు తెలిపారు. దీంతో గత 45 సంవత్సరాలుగా సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నమన్నారు. నాకు ఈ భూమి తప్ప ఏ ఆధారము లేదన్నారు. నా పేరు ఆన్ లైన్ కరెక్షన్ చేసి కొత్త పాస్ బుక్ కేటాయించాలని కోరారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

## నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకొండ :**

పెద్దఅడిశర్లపల్లి మండలం గనిపల్లి, దుగ్యాల, అజ్మాపురం, పెద్దఆడిశర్లపల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. పెద్దఅడిషర్లపల్లి మండల పరిధిలోని సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నూతన భవనాలను ప్రారంభించారు. సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచులు ఎమ్మెల్యే బాలునాయక్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అలుగుబెల్లి శోభ ఏవిరెడ్డి, ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి, దుగ్యాల సర్పంచ్ నర్రవుల జయమ్మ లచ్చిరెడ్డి, ఉపసర్పంచ్ ఆకనబోయిన శ్రీనివాస్ యాదవ్, గనిపల్లి సర్పంచ్ మునగాల అంజిరెడ్డి, అజ్మాపురం సర్పంచ్ నగేష్, పీఏ పల్లి సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపల్ సాదారణ సమావేశం లో శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో పట్టణ అబివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. దేవరకొండ పట్టణ రూపు రేఖలు మారుస్తానని మరియు రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని మునిసిపల్ కమీషనర్ వెంకటయ్య ఆదేశించారు. త్వరలో దేవరకొండ నందలి అన్ని వార్డులలో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఆధార్ సెంటర్ లు తక్కువగా వున్నాయని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుచున్నారని కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా తహసీల్దార్ గారిని ఆధార్ సెంటర్ లు పెంచి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో వైస్ చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు, మునిసిపల్ మేనేజర్ ప్రశాంతి, ఇంజనీర్ రాజు, టి. పి. ఎస్. అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైండోవరు ఉల్లం ఘించినందుకు రూ.55 వేలు జరిమానా



**జయభేరి, టేకులపల్లి :**

గతంలో నాటు సారాయి తయారుచేస్తూ ఎక్సైజ్ అధికారులకు పట్టుబడి బైండోవరు అయిన నిందితురాలికి 55వేల జరిమాన విధించిన ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కె.కృష్ణవేణి. సోమవారం ఇల్లందు ఎక్సైజ్ సీఐ బి.రాంప్రసాద్ కూడా తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం ప్రేగళ్ళపాడు గ్రామ పంచాయితీ పరిధి తూర్పుగూడెం గ్రామానికి చెందిన అంగోత్ సునీత గతంలో నాటు సారాయి తయారి చేస్తు,వాటి ముడి వస్తువులు కలిగిన ఆమెను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచిన ఎక్సైజ్ అధికారులు ఈ క్రమంలో సత్ప్రవర్తన కలిగి ఉంటానని తెలుపగా బైండోవర్ చేశారు.కాని బైండోవర్ ఉల్లంఘించి నాటు సారాయి, ముడి సరుకులతో పట్టుబడడంతో ఎక్సైజ్ ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో టేకులపల్లి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కృష్ణవేణి ముందు హాజరు పరుచగా నిబంధనలు ఉల్లంఘించిన సునీతకు 55వేల జరిమాన విధించారు. వాటిని ప్రభుత్వ ఖాతాలో చలానా రూపంలో జమచేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాంప్రసాద్, ఎస్సై రమాదేవి, సిబ్బంది రవిబాబు,ఎస్కే బాబా.యాకూబ్ పాషా. మలికారున్.చారి. తులసిరామ్ తదితరులు ఉన్నారు.

## చత్రపతి శివాజీ వేషధారణలో చిన్నారి అదుర్స్



**జయభేరి, ఇల్లందు :**

పట్టణంలోని దో నెంబర్ బస్తికి చెందిన శర్వాణవైష్ణవి మార్గదర్శిని పాఠశాలలో ఎల్ కె జి చదువుతున్న వైష్ణవి గణతంత్ర దినోత్సవ వేడుకలలో చత్రపతి శివాజీ వేషధారణతో దేశభక్తిని చాటుతూ అందరినీ ఆకట్టుకుంది. శర్వణ వైష్ణవిని మార్గదర్శిని స్కూల్ యాజమాన్యం రాధాకృష్ణ, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, పలువురు అభినందించారు.

# ఎస్సీ.. ఎస్టీ అట్రాసిటీ కేసులు పరిష్కరించాలి

- **మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**

**జయభేరి, జనవరి 29 :**

మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ డీసీపీ నిఖిత్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు కమిటీ సభ్యులు తదితరులతో కలిసి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం, అట్రాసిటీ నివారణ చట్టాలను ఖచ్చితంగా అమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సూచించారు.జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కేసులకు సంబంధించి రాచకొండ, సైబరాబాద్ పోలీస్ అధికారులు తమతమ పరిధిలో ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతిపై కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్ లో ఉండరాదని ఆయన సూచించారు. జిల్లాలో






ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అట్రాసిటీ కేసుల్లో అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు చూడాలని అందుకు సంబంధించి కేసులు పెండింగ్ ఉండకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చూడాల్సిందిగా సమావేశంలో పేర్కొన్నారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు.

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ నిఖితపంత్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్రరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఎస్సి,ఎస్టి కమీటీ మెంబర్లు వెంకటేష్, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలకు ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ శశాంక**

**జయభేరి, రంగారెడ్డి :**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (98) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

- **జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి**
- **రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ హుస్సేన్ నాయక్**

**జయభేరి, టేకులపల్లి :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికం గాను దానితోపాటు సెలవుదినంగా ప్రకటించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ని కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్మావత్ హరినాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్నాయక్,జిల్లా గౌరవ అధ్యక్షులు బాబు నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు గూగులోతు బద్రు నాయక్, బోడ రమేష్ నాయక్ ,జిల్లా కార్యదర్శి ఇస్లావత్ రాందాస్ నాయక్, పాపాలాల్ నాయక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి నాయక్, యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు బానోత్ నాగరాజు నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యామంత్రిగా...

వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం.కాగా, ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం అమరుల్లా ఖాన్ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు చైర్మన్లు నియమించనుంది తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని చైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యా శాఖను అప్పగిస్తే ప్రొఫెసర్ గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మీ..

అంచనాలు, ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మరో నాలుగు రోజుల్లో కళ్యాణలక్ష్మి ప్రకటన చేయనున్నట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు.ఇదిలా ఉంటే.. లోక్సభ నియోజకవర్గానికి ఒక బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుపై కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధుల విడుదలకు ప్రణాళికలు రచించాలని సూచించారు. మరోవైపు.. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించేందుకు స్థలాలను గుర్తించాలని.. గురుకులాలకు సొంత భవనాల నిర్మాణానికి అంచనా వ్యయం రూపొందించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు .ఈ మేరకు.. బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో.. సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

## ఫ్రీ స్కూటీకి దరఖాస్తు

ఆన్లైన్లో అప్లై చేసుకోవచ్చు. అయితే దరఖాస్తుదారులకు ఉండాల్సిన అర్హతలు, కావాల్సిన డాక్యుమెంట్లు, గుర్తింపు కార్డులు ఏమిటో తెలుసుకుందాం.

ఉచిత స్కూటీ కోసం దరఖాస్తు చేసుకునే యువతి తెలంగాణ పౌరురాలై ఉండాలి. తప్పనిసరిగా ఫిమేల్ అయి ఉండాలి. ప్రస్తుతం చదువుకుంటూ ఉండాలి. తెలంగాణలో పేద కుటుంబానికి చెందిన యువతి అయి ఉండాలి. ఇంటర్ పాస్ అయిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

**కావాల్సిన పత్రాలు..**

ఉచిత స్కూటీ పథకానికి దరఖాస్తు చేసుకునే యువతులు ఆధార్కార్డు, పాన్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, రెసిడెన్షియల్ ప్రూఫ్, వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, దరఖాస్తు ఫీజులతోపాటు పాస్పోర్టు సైజ్ ఫొటోలు కావాలి.స్కూటీ పథకం కోసం ముందుగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ ముందుగా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ (https://telangana.gov.in)లోకి వెళ్లాలి. హోంపేజీలో త్వరలోనే ఆన్ లైన్ అప్లికేషన్ ఫారమ్ అందుబాటులో ఉంచనున్నారు. అందులో అప్లై ఆన్లైన్ బటన్ క్లిక్ చేయాలి. వెంటనే దరఖాస్తు ఫాం ఓపెన్ అవుతుంది. అందులో పేరు, చిరునామా, ఆధార్ నంబర్ వంటి వివరాలు నింపాలి. తర్వాత సంబంధిత పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి. అంతా పూర్తిచేశాక సబ్మిట్ బటన్పై క్లిక్ చేయాలి.దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యాక ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది. అర్హతలు, పత్రాలను పరిశీలించి అన్నీ సరిగా ఉంటే వారిని అర్హులుగా ప్రకటిస్తుంది. ఆ తర్వాత లబ్ధిదారులకు స్కూటీలు మంజూరు చేస్తుంది. స్కూటీలు తీసుకున్నవారు తప్పనిసరిగా చదువుకునేందుకు వెళ్లాల్సి ఉంటుంది.



## ప్రజా సంక్షేమం కోసమే పాటుపడతా

- **షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**
- **రూ. 20 లక్షలతో కుందెలు కుంట తాండా గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**
- **బూర్గుల గ్రామంలో నూతన పశువైద్యశాల ప్రారంభోత్సవం**

**జయభేరి, షాద్ నగర్ :**

ప్రజా సంక్షేమం కోసమే ప్రభుత్వం పాటుపడుతుందని గ్రామాల్లో మౌలిక సదుపాయాల రూపకల్పనకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారము ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామంలో నూతన పశు వైద్యశాలను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అదే విధంగా మండలంలోని కుందేలు కుంట తాండ నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించారు. అంతకుముందు బూర్గుల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్ కుమార్, ఎంపీపీ ఇద్రీస్, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, ఫరుక్ నగర్ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అరుణ శివకుమార్, కుందేలు కుంట తండా సర్పంచ్ రవీందర్ నాయక్, ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఆర్టీసీలో డ్రైవర్లు.. కండక్టర్ల నియామకాలు

- **ఎండి సజ్జనార్ వెల్లడి.**



**జయభేరి, రంగారెడ్డి :**

తెలంగాణలో త్వరలోనే డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్మెంట్ ఉంటుంది అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీపై ఇటీవల సంస్థ ఎండి సజ్జనార్ కూడా ప్రకటన చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీలో రద్దీ బాగా పెరిగిందన్నారు.పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చు కోవాలని టిఎస్ఆర్టిసి యాజమాన్యం నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే 1325 డీజిల్, మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులు వాడకంలోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.ఈ 2,375 బస్సులు విడతల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు.వాటికి తోడు మరిన్ని కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ ప్లాన్ చేస్తోందన్నారు. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు,కండక్టర్ల రిక్రూట్మెంట్ ను చేపట్టనున్నట్లు చెప్పారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రస్తుతం కొనసాగుతోందని ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విధుల్లో చేరుతారని సజ్జనార్ స్పష్టం చేశారు.

# బడ్జెట్‌కు వేళాయెరా..




దేశమంతటి దృష్టి ఇప్పుడు ఫిబ్రవరి గురువారంపైనే ఉంది. ఎందుకంటే ఆ రోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెడతారు. ఎన్నో ఆశలు, పేదలకు వరాలు, పన్ను చెల్లింపుదారులకు ఊరట, పరిశ్రమలకు ఊతం ఇచ్చేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్నా మన నిర్మలమ్మ చేతుల్లోనే ఉంది. ఈ ఏడాది వరుసగా ఆరోసారి నిర్మల బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. మరికొద్ది నెలల్లో దేశం ఎన్నికలకు సమాయత్తం అవుతున్న తరుణంలో ఈసారి ఆమె మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెడతారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకూ అవసరమైన ఖర్చుల కోసం ప్రకటించేదే మధ్యంతర బడ్జెట్. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక పూర్తి స్థాయిలో బడ్జెట్ ను ప్రజల ముందుకు తీసుకువస్తారు.1947 నుంచి చూస్తే.. ఒక్కో ఏడాది ఒక్కో బడ్జెట్ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపేలా అప్పటి ఆర్థిక మంత్రులు ప్రణాళికలు రచించారు. ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుని నిలబడేలా.. దేశం వృద్ధి వైపు పరుగులు తీసేలా పలువురు విత్త మంత్రులు చేసిన కృషి అభినందనీయం. మరి అప్పటి నుంచి ఇప్పటి వరకూ భారతదేశ పద్దు ముఖచిత్రంలో కొన్ని కీలక ఘట్టాలను ఓసారి చూస్తే..1947, 48 ఆర్థిక ఏడాదికి సంబంధించి భారత ఆర్థిక మంత్రి ఆర్.కే.షణ్ముఖం చెట్టి 1947, నవంబర్ 26న దేశ తొలి బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ కింద రూ.197.39 కోట్లు కేటాయించగా.. ఇందులో దాదాపు రూ.92.74 కోట్లు అంటే సుమారు 46 శాతం రక్షణ సేవల కోసం కేటాయించబడింది. 1948లో తొలిసారిగా ఆర్థిక మంత్రి 'మధ్యంతర బడ్జెట్' అనే పదాన్ని ఉపయోగించారు. దీంతో తర్వాత ఇదే ఆనవాయితీగా.. మధ్యంతర బడ్జెట్ అనే ప్రక్రియ కొనసాగింది.1949, 50లో భారత ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మత్తై బడ్జెట్ సమర్పించగా.. ఈ బడ్జెట్ లో ప్రభుత్వం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ రద్దు చేసింది. అయితే, ఇది తర్వాత 1956, 57 బడ్జెట్ సమయంలో పునరుద్ధరించారు. ప్రధానమంత్రి నేతృత్వంలోని ప్రణాళికా సంఘం ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం అధికారికంగా 1950, 51 బడ్జెట్ లో ప్రకటించింది. దేశ అభివృద్ధికి అవసరమైన కార్యకమాలను ఈ ప్రణాళికా సంఘం రూపొందించింది. ఇక 1951, 52 ఏడాది బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి చింతామన్ ద్వారకానాథ్ దేశ్ ముఖ్ సమర్పించారు. ఈ బడ్జెట్ లో మొత్తం ఆదాయం అంచనా రూ.369.89 కోట్లుగా ఉండగా.. వ్యయం రూ.375.43 కోట్లు ఉంది. రూ.5.54 కోట్ల లోటును మిగిల్చింది. ఆ తర్వాత ఏడాది కూడా బడ్జెట్ లోటు రూ.75.6 కోట్లుగా అంచనా వేయబడింది. ఆ తర్వాత ఏడాది బడ్జెట్ లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారుల కనీస ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని మునుపటి రూ.3,600 నుంచి రూ.4,200 (సుమారు 17 శాతం) వరకు పెంచారు.1955, 56 ఏడాదికి ద్వారకానాథ్ దేశ్ ముఖ్ సమర్పించిన బడ్జెట్ లో వివాహం అయిన వారికి, వివాహం కాని వ్యక్తులకు వేర్వేరుగా పన్ను మినహాయింపు పరిమితులను ప్రతిపాదించారు. పెళ్లైన జంటలకు రూ.2,000, పెళ్లి కాని వ్యక్తులకు రూ.1,000 పరిమితిని కొనసాగించారు. ఆ తర్వాత ఏడాది మొత్తం బడ్జెట్ రూ.545.43 కోట్లు ప్రతిపాదించగా.. రక్షణ సేవలకు రూ.203.97 కోట్లు, సివిల్ హెడ్ లకు రూ.341.46 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ ను ఇంగ్లీష్ తో పాటు హిందీలోనూ ముద్రించారు.1957, 58లో భారత ఆర్థిక మంత్రి టి.టి.కృష్ణమాచారి కేంద్ర బడ్జెట్ ప్రకటించగా.. కొత్తగా వెల్త్ ట్యాక్స్ ఆవిష్కరించింది.

ఇది ఓ కొత్త పన్నుల ప్రత్యక్ష విధానంగా కొనసాగింది.1958 59లో కేంద్ర బడ్జెట్ ను ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూ సమర్పించారు. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా ఓ ప్రధాని బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పుడు ప్రధాని బడ్జెట్ సమర్పించే బాధ్యతలు నిర్వర్తించాలని నిర్ణయించుకున్నారు. ఈ బడ్జెట్ లోనే గిఫ్ట్ ట్యాక్స్ అనే కొత్త పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టారు. అటు తర్వాత 1960, 61లో భారత ఆర్థిక మంత్రి మొరార్జీ ఆర్.దేశాయ్ బడ్జెట్ సమర్పించగా.. ఇందులో USAతో దిగుమతి ఒప్పందం అయిన 'PL480' కోసం ప్రభుత్వం అంచనాలను విడుదల చేసింది. 1959లో సంతకం చేసిన ఈ ఒప్పందం ప్రకారం, ఆ సమయంలో రూ.122 కోట్ల విలువైన ఆహార ధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి US ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.1965, 66 ఏడాదికి కేంద్ర బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి టి.టి. కృష్ణమాచారి సమర్పించారు. ఈ బడ్జెట్ లో నల్లధనంపై వ్యతిరేకంగా తొలి అడుగు పడింది.

ప్రభుత్వం లెక్కల్లో లేని సంపద కోసం స్వచ్ఛంద వెల్లడి పథకాన్ని ఇందులో ప్రారంభించింది. దేశంలో నల్లధనం, పన్ను ఎగవేత వంటి వాటిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం చేసిన మొదటి ప్రయత్నం ఇదే. ఆ తర్వాతి సంవత్సరాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ల్లో 'స్పౌజ్ అలవెన్స్' అనే విధానం రద్దు, కొత్త పారిశ్రామిక సంస్థలు, నౌకలకు పన్ను సెలవు రాయితీని పొడిగిస్తూ ఆర్థిక మంత్రులు నిర్ణయం తీసుకున్నారు.1973, 74లో బడ్జెట్ ను భారత ఆర్థిక మంత్రి యశ్వంతరావు చవాన్ సమర్పించారు. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.550 కోట్లుగా ఉండగా.. ఈ బడ్జెట్ ను 'బ్లాక్ బడ్జెట్' అని పిలుస్తారు. భారతదేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయం అది.

ఆ తర్వాత ఏడాది దేశ ఆదాయపు పన్ను వ్యవస్థ పునర్నిర్మాణానికి వేదికను సుగమం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఫలితంగా, గరిష్ట ఉపాంత ఆదాయపు పన్ను రేటును 97.75 శాతం నుంచి 75 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది.2023, 24లో నిర్మలమ్మ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 'అమృత్ కాల్' వృద్ధిపై దృష్టిసారించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో ఈ బడ్జెట్ లో పలు అంశాలను పొందుపరిచారు. ఈ బడ్జెట్ కు 'అభివృద్ధికి సప్తఋషి', లేదా 'అభివృద్ధికి ఏడు స్తంభాలు' అనే పేరు పెట్టారు. అందులో సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిలో చివరి మైలుకు చేరుకోవడం, మౌలిక సదుపాయాల పెట్టుబడి, హరిత వృద్ధి, యువశక్తి, పూర్తి స్థాయిలో సామర్థ్యాలను వాడుకోవడం వంటి వాటిని సూచిస్తుంది. అలాగే, ఈ బడ్జెట్ లో భారతీయ రైల్వేలకు రికార్డు స్థాయిలో రూ.2.4 ట్రిలియన్ల బడ్జెట్ కేటాయింపులు చేశారు.మరి, 2024, 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యంతర బడ్జెట్ ను నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్నారు. మరి ఈసారి ఎవరికి వరాలిస్తారో.? ఎవరికి కోతలు పెడతారో.? అనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది.

---



## అధికారం ఎవ్వరి సొత్తు కాదు.. ప్రజలు ఇచ్చిన వరం

- గ్రామాలలో సర్పంచ్ ల కష్టాలు వర్ణాతీతం చేసిన వర్కులకు డబ్బులు రాక చాలా ఇబ్బందులు పడ్డారు
- ఫరూఖ్ నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్ :**

అధికారం ఎవ్వరి సొత్తు కాదని అది ప్రజలు ఇచ్చిన వరమని గ్రామాలలో సర్పంచ్ ల కష్టాలు వర్ణాతీతమని చేసిన వర్కులకు డబ్బులు రాక చాలా ఇబ్బందులు పడ్డారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని ఫరూఖ్ నగర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా సర్పంచులు గత ప్రభుత్వ పాలనలో ఎదుర్కొన్న కష్టాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు కష్టాలు ఎదుర్కున్నారని అన్నారు. పార్టీలకతీతంగా సర్పంచ్ లకు రావాల్సిన బకాయిలు వచ్చే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అంత ఊడ్చేశారని చిప్ప తప్ప ఏమి మిగలలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఆధిపత్యం చెలాయించాలని చూస్తారని కానీ ఆధిపత్యం ఎవరికి ఇబ్బంది కలవకుండా ఉండాలని అన్నారు. రాజకీయ నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు అధికారం శాశ్వతం కాదని ఉన్నంతకాలం ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందో ప్రజల సమస్యలు ఏమిటో తెలుసుకొని పరిష్కారం అయ్యేవిదంగా చూడాలి అన్నారు. గత పాలకులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు గ్రామాలలో సమస్యలు ఉంటే సాధ్యమైనంత వరకు కూర్చొని మాట్లాడుకొని సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని చీటికిమాటికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి ఫిర్యాదులు చేసుకొని ఇబ్బందులకు గురి కావద్దని అన్నారు. గత ప్రభుత్వంసర్పంచ్ లకు సరైన బిల్లులు చెల్లించలేదని, రెండు రోజుల్లో పదవి గడువు ముగిస్తున్నప్పటికీ రావాల్సిన బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు. డిప్యూటీ సర్పంచులు సంతకాలు పెట్టే విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తన దృష్టికి వచ్చినట్టు తెలిపారు సంతకాలు పెట్టకపోయినా సర్పంచులకు రావాల్సిన బకాయిలు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. తనకు అధికార అహంకారం లేదని తను ప్రజల మనిషినని తనకు ప్రజలు గొప్ప అవకాశం కల్పించారని, ప్రజల కోసమే ఎల్లవేళలా కృషి చేస్తానని ప్రజల సమస్యలను తీరుస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. మీడియా మిత్రులు తన గురించి ఇంద్రుడు, చంద్రుడంటూ పొగుడుతూ రాయవద్దని, ప్రజల సమస్యల గురించి రాయలని ఉన్నది ఉన్నట్టు రాయలని తన గురుంచి డబ్బా కొట్టొద్దు అంటూ మీడియా మిత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకట్ రామిరెడ్డి, ఎంపీపీ ఇద్రిస్, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, తాహాసిల్దార్ పార్థసారథి, వైస్ ఎంపిపి మౌనిక, ఎంపిటిసిలు సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పట్టాలిచ్చి ఆరు నెలలు అయినా నో పొజిషన్..?

- అధికారుల చుట్టూ బోడుప్పల్ డబుల్ బెడ్ రూమ్స్ లబ్ధిదారులు
- బోడుప్పల్ కమిషనర్ జి వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం
- జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, ఏఈ మమతకు వినతులు
- కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వినతి
- అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న "డబుల్" లబ్ధిదారులు..



**జయభేరి, మేడిపల్లి :**

గత ప్రభుత్వం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ లో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ స్కీంకు లక్కీ డ్రాలో ఎంపికైన లబ్ధిదారులకు ఆరు నెలల క్రితం కాగితపు పట్టాలు అందజేయడం జరిగింది. కేవలం కాగితపు పట్టాలు ఇచ్చారు తప్ప, డబుల్ బెడ్ రూమ్ దగ్గరికి వెళ్లి చూస్తే ఖాళీ స్లాపులు, గోడలు తప్ప మరి ఏమి కనిపించలేదు. గత ఆరు నెలలుగా కాగితపు పట్టాలు పట్టుకొని 74 మంది కుటుంబాల లబ్ధిదారులు కలిసి అధికారుల చుట్టూ తిరగడమే సరిపోతుంది కానీ కనీస మౌలిక వసతులు లేవని వాపోయారు. త్రాగునీరు, డ్రైనేజీ, కరెంటు, ఎలక్ట్రిషన్ వైరింగ్, ప్లంబింగ్, వాటర్ ట్యాంకులు ఏమీ లేవు. లబ్ధిదారులు అందరు కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని సుమారుగా 60 మంది ఏకమై గత నెల రోజుల నుండి స్థానిక కమిషనర్ జి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ మేరకు స్పందించిన కమిషనర్ అతి త్వరలోనే మీకు కరెంటు, డ్రైనేజీ, త్రాగునీరు ఏర్పాటు చేస్తామని చెప్పి తదితర ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా సోమవారం ఉదయం మళ్లీ కమిషనర్ ను కలిసి త్వరగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని మరోసారి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం చెంగిచెర్ల చౌరస్తాలో ఉన్నటువంటి జలమండలి ఏఈ మమతను కలిసి త్రాగునీటి కోసం నల్ల కలెక్షన్ ఇచ్చి ఆదుకోవాలని వేడుకున్నారు ఈ సందర్భంగా స్పందించిన ఏఈ మమత అతి త్వరలోనే మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.తదనంతరం నారపల్లిలో ఉన్నటువంటి జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయగా, ఆయన కూడా స్పందించి కమిషనర్ తో, మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడి మీకు త్రాగునీటి కోసం నల్ల కలెక్షన్ ఇచ్చే విధంగా త్వరలోనే ప్రయత్నం చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, పురుషులు, మహిళలు ,యువత తదితరులు హాజరయ్యారు.



---

## మైనారిటీ కరపత్రం విడుదల

**జయభేరి, ఇల్లందు :**

2024, 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల లో భాగం గా సోమవారం తెలంగాణా మైనారిటీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్, కొండల్ రావు, అశోక్, హరీష్ , పిడి నజీముద్దీన్ డి ఎస్ పి రమణ మూర్తి సమక్షంలో అడ్మిషన్ కరపత్రం



విడుదల చేశారు . ఈ మేరకు డిఎస్ పి రమణ మూర్తి మాట్లాడుతూ కార్పొరేట్ కంటే దీటుగా ఉన్న మైనారిటీ గురుకులాన్ని ప్రతి పేద, మధ్య తరగతి విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .అదేవిధంగా పదవ తరగతి పూర్తి చేసిన మైనారిటీ, నాన్ మైనారిటీ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసి విద్యార్థులు ఎంపిసి ,కోర్సులలో చేరి ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమం లో సాదిక్, విద్యాసాగర్, చైతన్య, మహేశ్వరీ,నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

---



## మనిషి సుగుణం దానం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కీర్తిశేషులు సరోజినీదేవి మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవం
- హాజరైన నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్

**జయభేరి, షాద్ నగర్ :**

మానవునికి ఉన్న సుగుణాలలో ఒకటి దానం చేయడం అని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. నందిగామ మండల అప్పారెడ్డి గూడ గ్రామంలో కీర్తిశేషులు సరోజినీదేవి మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థల దాత రవీందర్ రెడ్డి, నందిగామ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. 10 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం కోసం దాత రవీందర్ రెడ్డి స్థలాన్ని ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. సమాజంలో గొప్ప వారి వద్ద ఎన్నో ఆస్తులు అంతస్తులు ఉంటాయని కానీ గ్రామ ప్రయోజనాలకు ప్రజల అవసరాలకు అనుగుణంగా దాతృత్వంతో ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. కొందరు కారణజన్ములు ఉంటారని వారు సమాజంలో మంచి సేవ చేయడం కోసం ఎలాంటి ప్రయోజనాలు ఆశించకుండా ప్రజల కోసమే ఏదో ఒకటి చేయాలని పరితపించే గొప్ప వ్యక్తులు ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా స్థల దాత రవీందర్ రెడ్డిని ఎమ్మెల్యే తదితర గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జెకె నరసింహులు, ఉప సర్పంచ్ సీతారాములు మరియు వార్డు సభ్యులు మంచిరాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

## హుండీలను ఎత్తుకెళ్లిన దుండగులు

- గూడూర్ కాశీ విశ్వేశ్వర ఆలయంలో చోరీ
- రెండు హుండీలో రూ .30 వేల వరకు ఉంటాయని అంచనా



**జయభేరి, కొత్తూరు, జనవరి 29:**

కొత్తూరు మండలంలోని గూడూరు కాశీ విశ్వేశ్వర ఆలయంలో దొంగలు పడి రెండు హుండీలను ఎత్తుకెళ్లారు.ఎస్సై జి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు మండలంలోని గూడూరు కాశీ విశ్వేశ్వర ఆలయంలో పూజారి పదుపతి మల్లికార్జున శర్మ పూజలు సోమవారం ఉదయం కాశీ విశ్వేశ్వర ఆలయానికి వెళ్లారు. అయితే ప్రధాన ఆలయం తెరిచి ఉండడం ఆయనకు కనిపించింది.అంతేకాకుండా గుడి ముందు ఉన్న రెండు హుండీలు కనిపించలేదు. దీంతో గ్రామ పెద్దలకు విషయాన్ని తెలియజేశాడు. రెండు హుండీలను వ్యవసాయ పొలాల్లోకి తీసుకెళ్లి పగలగొట్టి అందులో డబ్బును దుండగులు తీసుకెళ్లారు.హుండీలో సుమారు రూ.30 వేల వరకు ఉండొచ్చని ఆలయ చైర్మన్ దయానంద్ గుప్తా, సర్పంచ్ సత్తయ్య తెలిపారు.పూజారి మదుపతి మల్లికార్జున శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి శ్రీనివాస్ తెలిపారు. ఆలయాన్ని సీఐ నరసింహారావు సోమవారం పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

---

## యువత క్రీడారంగంలో రాణించాలి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి యువత క్రీడారంగంలో రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా రంగాలలోనూ యువత పాల్గొనాలని సూచించారు. నాచారం డివిజన్ లోని ఎర్రగుంటలో సందీప్ రెడ్డి మెమొరబుల్ ట్రోఫీలో విజేతలకు పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సందీప్ రెడ్డి మెమొరబుల్ ట్రోఫీ నిర్వాహకులు రాజేష్, చింటు, కృష్ణ రెడ్డి, నూతులకంటి రాజు, మహేష్ యాదవ్ గడ్డ క్రాంతి, నెమలి సునీల్ రెడ్డి, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

---

## బ్యూటీ పార్లర్ పేరిట ఘరానా మోసం

**జయభేరి, మేడ్చల్:**

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన బ్యూటీ పార్లర్ పేరుతో ఘరానా మోసం చేసిన అక్క, బావ, మరదలు భాగోతం బయటపడింది. రోజ్ గోల్డ్ బ్యూటీ పార్లర్ పేరుతో మూడు కోట్ల వసూళ్లు చేసిని కిలాడి దంపతులు మాయమయ్యారు. యూ ట్యూబ్ ఛానెళ్లతో యాడ్స్ చేసి కస్టమర్లను ఆకర్షించిన అక్క సమీనా, బావ ఇస్మాయిల్, మరదలు జెస్సికా. గతంలోను చిట్ ఫండ్ పేరుతో కోట్ల రూపాయలు మోసం చేసినట్టు వీరిపై ఆరోపణలు ఉన్నాయి. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో వందల సంఖ్యలో బాధితులు వీరి మోసానికి బలయ్యారని తెలిసింది. వీరు ఒక్కో బ్యూటీ పార్లర్ ఫ్రాంచైజీ కోసం 3 లక్షల 20 వేలు వసూలు చేసినట్లు తెలిసింది. ఫ్రాంచైజీ తీసుకుంటే నెలకి 35 వేలు జీతం ఇస్తామని నమ్మించిన దంపతులు సమీనా, ఇస్మాయిల్ మాయమాటలు నమ్మి మంగళ సూత్రాలు అమ్మి, అప్పు చేసి ఫ్రాంచైజీ తీసుకున్న బాధితులకు రెండు మూడు నెలల పాటు జీతం ఇచ్చి ఆ తర్వాత రేపు మాపు అంటూ కాలం వెళ్లదీసిన వీరు జీతాల కోసం కాల్ చేయగా ఫోన్లు స్విచ్ఛాఫ్ పెట్టుకున్నారు. దీంతో అనుమానం వచ్చి హైదరాబాద్ లోని ప్రగతి నగర్ హెడ్ ఆఫీస్ కి వెళ్లగా తాళం వేసి ఉండటంతో మోసపోయామని గ్రహించిన బాధితులు బావురమంటున్నారు. ఆరునెలల నుండి ప్రగతినగర్ బ్రాంచ్ మూసివేసి ఉందని స్దానికులు తెలిపారు. భాదితులు బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకున్న పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.

# జయభేరి సినిమా



## విజయాన్ని ఊహించాను!

'యానిమల్' చిత్రంలో జోయాగా నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు కథానాయిక త్రిప్తి డిమ్రీ. ఈ సినిమాతో ఒక్కసారిగా పాపులర్ అయిపోయిందీ అమ్మడు. 'యానిమల్' తర్వాత ఈ ఢిల్లీ భామకు ఇన్‌స్టాలో ఫాలోవర్స్ సంఖ్య అమాంతం పెరిగిపోయింది. రణబీర్ కపూర్, సందీప్‌రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక కథానాయిక కాగా, త్రిప్తి డిమ్రీ జోయా పాత్రలో అలరించింది. తాజాగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న త్రిప్తి 'యానిమల్' విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ తన కెరీర్ గురించి చెప్పుకొచ్చింది. 'సినీ పరిశ్రమలో ప్రయాణం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఎత్తుపల్లాలు సహజం. ప్రతి దాని నుంచీ పాఠాలు నేర్చుకోవాలి. నా కెరీర్ విషయంలో ఎప్పుడూ బాధపడలేదు. 'యానిమల్'తో నాకు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సినిమా సూపర్ హిట్ అని ముందే ఊహించా. కాకపోతే నా పాత్రకు ఇంతటి పాపులారిటీ వస్తుందని అస్సలు అనుకోలేదు. నా జీవితంలో ప్రత్యేకమైన క్షణాలివి. రోజూ నిద్రపోయే ముందు చిత్రబృందాన్ని గుర్తుచేసుకొని థ్యాంక్స్ చెప్పుకుంటున్నా. నన్ను ఆదరించిన ప్రేక్షకులకు కూడా ఎప్పుడూ కృతజ్ఞురాలినే' అంటూ భావోద్వేగానికి గురైంది. మరోవైపు ఈ సొగసరి తెలుగులోనూ అవకాశాల కోసం అన్వేషిస్తోందనేది టాలీవుడ్ టాక్. విజయ్ దేవరకొండగౌతమ్ తిన్ననూరి కాంబో ప్రాజెక్టులో హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసే అవకాశం లేకపోలేదని ప్రచారం జరుగుతోంది.



## సూర్యాస్తమయ వేళ గుర్రపు స్వారీ

అగ్ర కథానాయిక సమంత అనారోగ్యం కారణంగా కొంతకాలం నటనకు విరామం ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఆమె కొన్ని వారాలుగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 28న సమంత ఇన్‌స్టాగ్రామ్ పేజీలో తాను గుర్రపు స్వారీ చేస్తున్న వీడియోను షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు అన్ని సోషల్ మీడియా వేదికల్లో వైరల్‌గా మారింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో సూర్యాస్తమయ సమయంలో ఆమె గుర్రంపై స్వారీ చేస్తున్న దృశ్యం చూపరులను అమితంగా ఆకట్టుకుంటున్నది. అయితే తన తదుపరి ప్రాజెక్టు కోసం గుర్రపు స్వారీ చేయడంలో పాఠాలు నేర్చుకుంటున్నారా..? అభిరుచి కోసమా అనేదిప్పుడు రహస్యమే. ప్రస్తుతానికైతే రాబోయే ప్రాజెక్టును సమంత ప్రకటించలేరు. నటనకు కొంత విరామం ఇచ్చిన ఆమె పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. మాయోసైటిస్‌తో బాధపడుతున్న సమంత దాని నుంచి వీలైనంత త్వరగా కోలుకోవడంపై దృష్టి సారించారు. శివ నిర్వాణ దర్శకత్వంలో వచ్చిన 'ఖుషి'లో సమంత హీరో విజయ్ దేవరకొండతో కలిసి నటించారు. రాజ్, డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' వెబ్‌సిరీస్ ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది. ఆంథోనీ రస్సో నిర్మించిన ఈ యాక్షన్ సిరీస్‌లో వరుణ్ ధావన్, సమంత ప్రధాన పాత్రలు పోషించారు.



## 'భీమా' మార్చి 8న విడుదల

మాచో స్టార్ గోపీచంద్, ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ యూనిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భీమా' ప్రమోషనల్ యాక్టివిటీస్ ఇటీవల మేకర్స్ ఫస్ట్ ఆఫర్ని లాంచ్ చేయడంతో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ ఆఫర్ వీడియో అందరినీ ఆశ్చర్యపరిచింది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. గోపీచంద్ రూత్ లెస్ పోలీసుగా కనిపించారు. ఫస్ట్ ఆఫర్కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ హర్ష తెలుగులోకి పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ గోపీచంద్ సరికొత్త పోస్టర్తో సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేశారు. పోస్టర్ లో పోలీసు అవతార్లో ఫెరోషియస్ గా కనిపించారు గోపీచంద్. భీమా మహా శివరాత్రికి మార్చి 8న థియేటర్లలోకి రానుంది. పండుగ సెలవులు కలిసిరాబోతున్న మాస్ సినిమాకి ఇది పర్ఫెక్ట్ డేట్. ఈ సినిమాలో గోపీచంద్ సరసన ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్వామి జె గౌడ సినిమాటోగ్రాఫర్ కాగా, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. రమణ వంక ప్రొడక్షన్ డిజైన్, తమ్మిరాజు ఎడిటర్. కిరణ్ ఆన్లైన్ ఎడిటర్ కాగా, అజ్జు మహంకాళి డైలాగ్స్ అందిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్, వెంకట్, డాక్టర్ రవివర్మ ఫైట్స్ ని కొరియోగ్రఫీ చేస్తున్నారు





## తెలుగమ్మాయిలే బెటర్

'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రం ద్వారా కథానాయికగా పరిచయమవుతున్నది శివానీ నాగరం. చక్కటి గ్రామీణ కథ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వడం ఆనందంగా ఉందని చెప్పిందీ భామ. సుహాస్ హీరోగా దుశ్యంత్ కటికనేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 2న విడుదలకానుంది. ఈ సందర్భంగా శివానీ నాగరం పాత్రికేయులతో మాట్లాడుతూ 'హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్‌కు వెళ్లే కథానాయికగా సెలెక్ట్ చేయడం ఆనందంగా అనిపించింది. ఈ సినిమా కోసం నెల రోజుల పాటు ప్రిపేర్ అయ్యాను. ప్రతి డైలాగ్‌ను గుర్తుపెట్టుకున్నా. దాంతో షూటింగ్‌లో కష్టమనిపించలేదు. ఈ సినిమాలో నేను లక్ష్మి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తాను. నాకు కూచిపూడి డ్యాన్స్‌లో మంచి అనుభవం ఉంది. పిల్లలకు సంగీతం నేర్పిస్తుంటా. దాంతో డ్యాన్స్ విషయంలో అంత కష్టంగా అనిపించలేదు. హీరోయిన్‌గానే కాదు.. కథలో కీలకంగా ఉండే పాత్రలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నా. ప్రతిభ కలిగిన తెలుగమ్మాయిలు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నారు. తెలుగమ్మాయిలు హీరోయిన్స్‌గా నటిస్తే భాష విషయంలో ఎన్నో అడ్వాంటేజేస్ ఉంటాయి' అని చెప్పింది.

## హనుమాన్‌ను ఓటీటీలో స్ట్రీమింగ్ ఇప్పుడే లేదు!

టాలీవుడ్‌లో లేటెస్ట్ సెన్సేషనల్ హనుమాన్. తేజా సజ్జా ప్రధాన పాత్రలో ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేసిన ఈ సినిమా టాలీవుడ్‌లో రికార్డులు సృష్టించింది. పెద్ద హీరోల సినిమాలకు పోటీగా సంక్రాంతి బరిలో నిలిచిన ఈ సినిమా.. ఇప్పటికే 250 కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. ఈ సినిమా రిలీజై 15 రోజులు దాటుతున్నా ఇంకా థియేటర్లు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటికీ ఈ సినిమా చూడని చాలామంది ఓటీటీలో రిలీజైతే చూద్దామని అనుకుంటున్నారు. కానీ అలాంటి వాళ్లకు ఓ బ్యాడ్ న్యూస్! హనుమాన్ సినిమా ఇప్పుడే ఓటీటీలోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. సాధారణంగా ఈ మధ్య రిలీజైన చాలా సినిమాలు నాలుగు వారాలు కాగానే ఓటీటీలోకి వచ్చేశాయి. ప్రభాస్ హీరోగా వచ్చిన సలార్ సినిమా కూడా కేవలం 28 రోజుల్లోనే నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. కానీ హనుమాన్ సినిమాకు థియేటర్‌లో వస్తున్న రెస్పాన్స్ చూసిన చిత్ర యూనిట్.. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్‌ను వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. హనుమాన్ సినిమాను ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 దక్కించుకుంది. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం ఈ సినిమాను థియేటర్‌లో రిలీజైన 5 నుంచి 6 వారాల్లో ఓటీటీలోకి తీసుకురావాలని అనుకున్నారు. కానీ థియేటర్‌లో వస్తున్న రెస్పాన్స్ చూసి ఈ సినిమా స్ట్రీమింగ్‌ను వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. మార్చి రెండో వారంలో ఈ సినిమా స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. మార్చి 8వ తేదీ శివరాత్రి ఉండటంతో హనుమాన్ సినిమాను ఆ రోజే ఓటీటీలోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అదే నిజమైతే హనుమాన్ సినిమాను ఓటీటీలో చూడాలని వెయిట్ చేస్తున్న అభిమానులకు ఇది బ్యాడ్ న్యూస్ అనే చెప్పాలి!

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com